

మండలి ఛైర్మన్‌ను కలిసిన ఎఎస్‌పి



ప్రజాశక్తి - భీమవరం రూరల్

జిల్లా ఎఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు మంగళవారం సాయంత్రం శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజుని భీమవరం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు భీమారావును అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షనకు కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు.



పోలీసు స్టేషన్ వద్ద బైఠాయించిన అంగన్వాడీలు



నేతలను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

జైల్‌భరోలో ఉద్రిక్తత

అడ్డుకునేందుకు అడుగడుగునా పోలీసుల యత్నం

ఆర్‌డిఒ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

సిఐటియు ముఖ్య నేతల అరెస్టు

నిరసనలు, నినాదాలతో హోరెత్తిన భీమవరం

ప్రజాశక్తి - భీమవరంరూరల్, భీమవరం

జైల్‌భరోను అడ్డుకునేందుకు పోలీసులు అడుగడుగునా ప్రయత్నించినా పోరాట పటిమతో అంగన్వాడీలు ఆర్‌డిఒ కార్యాలయాన్ని ముట్టడించి విజయవంతం చేశారు. కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జిల్లా కేంద్రమైన భీమవరంలో మంగళవారం చేపట్టిన జైల్‌భరో ఉద్రిక్తతల నడుమ సాగింది. స్థానిక కొత్త బస్టాండ్ నుంచి కార్మిక సంఘాల నేతలు, కార్మికులు, ప్రజాసంఘాలు నేతలు, అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ బొమ్మ సెంటర్ మీదుగా ప్రకాశం చౌక్ వద్దకొచ్చేసరికి పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తాము శాంతియుతంగా ర్యాలీ చేస్తున్నామని అంగన్వాడీలు స్పష్టం చేయడంతో పోలీసుల వెనక్కితగ్గారు. అక్కడ నుంచి వెంకట్రామా థియేటర్ రోడ్డు, తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాల మీదుగా ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకుని ముట్టడించారు. అంగన్వాడీలంతా కార్యాలయంలో ఎవరూ వెళ్లే అవకాశం లేకుండా బైఠాయించి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు.

ఆర్‌డిఒను అడ్డుకున్న అంగన్వాడీలు

విధులకు హాజరయ్యేందుకు ఆర్‌డిఒ శ్రీనివాసరాజు కార్యాలయానికి వచ్చారు. దీంతో అక్కడే ఉన్న అంగన్వాడీలంతా ఆయనను లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆయన లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో కాళ్లకు అడ్డపడి లోనికి వెళ్లనిచ్చేది లేదంటూ నినదించారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడే ఉన్న పోలీసులు వారిని పక్కకు తప్పించేందుకు విఫలయత్నం చేశారు. అంగన్వాడీలు వెనక్కి తగ్గకపోవడంతో ఆర్‌డిఒ అక్కడ నుంచి వెనుదిరిగారు.

నేతల అరెస్ట్.. స్టేషన్‌కు తరలింపు

ఆర్‌డిఒ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అమరవీరుల స్తూపం ఎదురుగా ఉన్న రహదారిపై బైఠాయించారు. తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం తిరిగి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించారు. ఈ నేపథ్యంలో పోలీసులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు, సిఐటియు నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసులు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్, నేతలు పివి.ప్రతాప్, వాసుదేవరావు, సూర్నీడి వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణను అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన అంగన్వాడీలు ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో నేతలను పోలీసులు విడుదల చేశారు. అనంతరం ర్యాలీగా సిఐటియు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి, మున్సిపల్ కార్మికులు, బజారు జట్టు కార్మికులు, రైస్‌మిల్ కార్మికులు, అంగన్వాడీ, ఆశ, విఒఎ, ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘాలతోపాటు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కౌలురైతుల సంఘం, కెవిపిఎస్ నేతలు పాల్గొన్నారు.

సిగ్గులేని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్

మాది మహిళా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే వైసిపి అంగన్వాడీల పట్ల ఎందుకు అంత వివక్ష చూపుతోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ విమర్శించారు. సిగ్గులేని ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. 29 రోజుల నుంచి అంగన్వాడీలు నడిరోడ్డు మీద ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం ఎస్మా తీసుకొచ్చి భయపెట్టాలని చూడటం దుర్మార్గమన్నారు. ఎంత భయపెట్టినా సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజలే మార్చేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు.



ఆర్‌డిఒ కార్యాలయం వద్ద బైఠాయించిన అంగన్వాడీలు

నిర్బంధాలు, అక్రమ అరెస్టులు పరిపాటిగా మారింది
సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్

ప్రజాస్వామ్య దేశంలో సమస్యల పరిష్కారానికి స్వేచ్ఛగా అడిగే హక్కునూ వైసిపి ప్రభుత్వం హరిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు అంతా ఆందోళన బాట పట్టినప్పటికీ ప్రభుత్వం కక్ష సాధింపునకు పాల్పడటం తప్ప సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టట్లేదన్నారు. ఇది అత్యంత హేయమైన చర్యని విమర్శించారు. గతంలో ఈ వర్గాలను విస్మరించిన ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పారనే చరిత్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణం ఇటువంటి చర్యలు ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు.

నేటి నుండి ఏలూరులో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఎ.బేబీ రాక

ప్రజాశక్తి - ఏలూరు

ఈ నెల 10, 11 తేదీలు బుధ, గురువారాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు ఏలూరులో జరగనున్నాయి. ఈ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి కోరారు. ఈ సమావేశాలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఎ.బేబీ ఏలూరు వస్తున్నారని తెలిపారు. సమావేశాలు ఏలూరు మున్సిపల్ కార్యాలయ సమీపంలోని శ్రీ హోటల్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, ఎన్నికల కర్తవ్యాలను ఈ సమావేశాల్లో చర్చిస్తారని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. సమావేశాల సందర్భంగా నగరంలో పలుచోట్ల ఎర్రజెండాలతో అలంకరణ చేశారు.


ఎసిబి వలలో విఆర్‌ఒ

ప్రజాశక్తి - పెనుగొండ



విఆర్‌ఒ ఏసుబాబు

సాగుభూమి ఆన్‌లైన్ చేసేందుకు రైతు వద్ద నుండి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎసిబి డిఎస్‌పి శరత్‌బాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సిద్ధాంతం శివారు ఘటాలదిబ్బకు చెందిన రైతు మామిడిశెట్టి సత్యనారాయణ తన సాగుభూమిని పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని విఆర్‌ఒ జె.ఏసుబాబును కోరగా లంచం అడగడంతో రూ.2 వేలు ఇచ్చారు. అయినా పని కాకపోవడంతో ఇదేమిటని అడగ్గా మరో రూ.8 వేలు ఇస్తేనే పని చేస్తాననడంతో రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. దీంతో సిద్ధాంతంలోని విఆర్‌ఒ కార్యాలయంలో విఆర్‌ఒ ఏసుబాబు రైతు సత్యనారాయణ నుంచి మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఏసుబాబును ఎసిబి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ఈ దాడిలో సిఐలు ఎన్‌వి.భాస్కరరావు, నాగేంద్రబాబు, శివప్రసాద్, కృపానందం, సిబ్బంది పాల్గొన్నారు.



డిఇఒకు డిమాండ్లు వివరిస్తున్న ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు

డిమాండ్లన్నీ పరిష్కరించండి

కొనసాగిన ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తమ డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయటం తగదని సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షులు షేక్ బావాజీ ప్రభుత్వాన్ని అన్నారు. 21 రోజులుగా తాము సమ్మె చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విస్సాకోడేరు వంతెన వద్ద కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో వారు మంగళవారం సమ్మె శిబిరం కొనసాగించారు. ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను పరిష్కరించాలని బావాజీ కోరారు. డిఇఒ పిలుపు మేరకు కలిశామని, కొన్ని డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపారని చెప్పారు. మిగిలిన డిమాండ్లనూ పరిష్కరించాలని తాము కోరామన్నారు.

డివైఎఫ్‌ఐ క్రీడాపోటీలు స్ఫూర్తిదాయకం

క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో ఎస్‌ఐ నాగబాబు

ప్రజాశక్తి - ఆకివీడు



క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్‌ఐ నాగబాబు

డివైఎఫ్‌ఐ నిర్వహించే క్రీడా పోటీలు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని ఎస్‌ఐ నాగబాబు అన్నారు. డివైఎఫ్‌ఐ నిర్వహిస్తున్న సంక్రాంతి యువజనోత్సవాల్లో భాగంగా జరిగే క్రికెట్ పోటీలను మంగళవారం మధ్యాహ్నం దుంపగడప ప్రభుత్వ కళాశాల ఆవరణలో మూడు నియోజకవర్గాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభం సందర్భంగా ఎస్‌ఐ నాగబాబు బ్యాటింగ్ చేయగా, వైసిపి నాయకులు అంబటి రమేష్ బౌలింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్‌ఐ నాగబాబు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహించడం సామాన్య విషయం కాదన్నారు. క్రీడాపోటీల నిర్వహణ డివైఎఫ్‌ఐ నిబద్ధతకు నిదర్శనమన్నారు. వైసిపి నేత రమేష్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా జూద క్రీడలను అడ్డుకునేందుకు డివైఎఫ్‌ఐ నిర్వహించే ఈ పోటీలు ఎంతగానో ఉపకరిస్తున్నాయన్నారు. అధికారులు కూడా కలిసి రావాలన్నారు. వైసిపి నాయకులు అట్లూరి సంజయ్ మాట్లాడుతూ ఈ పోటీలకయ్యే ఆర్థిక భారాన్ని సమాజంలో ప్రతిఒక్కరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జి.ధనుష్ పతాకవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రతి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మినీ స్టేడియం నిర్మించి యువతీ యువకుల ప్రతిభా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి అర్జి సతీష్, యువజనోత్సవాల కన్వీనర్ డోకల రవితేజ, పెంకి అప్పారావు, పట్టాపు సురేష్, మోహన్‌కృష్ణ, నౌకట్ల చైతన్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నా సమస్యలు పరిష్కరించకపోగా సమ్మె విచ్ఛిన్నానికి ప్రయత్నించడాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు ఖండించారు. తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది స్థానిక మున్సిపల్ కార్యాలయం మహాత్మాగాంధీ విగ్రహం వద్ద చేస్తున్న సమ్మె మంగళవారం 15వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎస్.సతీష్, ధనాల రాజు, భాను, దయామణి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఎఐటియుసి ఆధ్వర్యాన మున్సిపల్ కార్మికుల సమ్మె ఏడో రోజు కొనసాగింది. కార్యక్రమంలో ఎఐటియుసి ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడగా కనకమహాలక్ష్మి, మండెల్లి జయసుధ, కె.చంద్రరావు పాల్గొన్నారు.

తణుకు రూరల్: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని ఎఐటియుసి జిల్లా నాయకులు బొద్దాని నాగరాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల సమ్మె 15వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా తణుకులోని కేశవస్వామి గుడి సెంటర్లో మున్సిపల్ కార్మికులు మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి అనేక పర్యాయాలు కార్మికులు సమస్యలు తెలియజేసినా స్పందించలేదని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరినా పట్టించుకోలేదని విమర్శించారు. అందువల్లే అనివార్య పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నామన్నారు. సమ్మెను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కామన మునిస్వామి, నీలాపు ఆదినారాయణ, ఎఐటియుసి నాయకులు ఎం.ముత్తయ్య, జి.శ్రీను, కె.రవికుమార్, జి.అన్నపూర్ణ, ఎం.లక్ష్మి, కె.సుజాత, జి.వసంత, వై.మంగ పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో మాట్లాడుతున్న కర్రి నాగేశ్వరరావు

నరసాపురం టౌన్: ఎఐటియుసి ఆధ్వర్యాన మున్సిపల్ కార్మికులు సమ్మెలో భాగంగా మంగళవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నేత నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు క్రాంతికుమార్, ఆరేటి మృత్యుంజయరావు, సానబోయిన ఫణిరాజు, గుమ్మడి శ్రీను, అమరావతి రత్తయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

పాలకొల్లు: మున్సిపల్ కార్మికుల సమ్మె మంగళవారం స్థానికంగా కొనసాగింది. కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు ధనాని శ్రీనివాస్, నీలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి

విజయవాడ వెళ్లకుండా ఉపాధ్యాయ నేతల గృహనిర్బంధం

వంద మంది ఉపాధ్యాయ నేతలకు ముందస్తు నోటీసులు

నిర్బంధాన్ని దాటుకుని విజయవాడ వెళ్లిన 400 మంది ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - భీమవరం

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్‌సి, డిఎ, పిఎఫ్, ఐఆర్, సరెండర్ లీవుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ తలపెట్టిన దశలవారీ పోరాటంలో భాగంగా విజయవాడలో 36 గంటల ధర్నాకు వెళ్లిన జిల్లాలోని ఉపాధ్యాయ నేతలను పోలీసులు అక్కడ అరెస్టు చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, ఇతర నేతలను ఈడ్చుకుంటూ లాక్కెళ్లి అరెస్టు చేయడాన్ని యుటిఎఫ్ జిల్లా కమిటీ ఖండించారు. ఈ సందర్భంగా గోపీమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కెకెవి.రామభద్రం మీడియాతో మాట్లాడుతూ జిల్లా నుండి 400 మంది ఉపాధ్యాయులు విజయవాడ తరలి వెళ్లారన్నారు. వీరిని అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. 'మా సొమ్మును మాకు ఇవ్వాలి' అని అడిగితే ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరించడం దారుణమన్నారు. సామరస్యంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణిచేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



గోపీమూర్తిని అరెస్టు చేస్తున్న పోలీసులు

జిల్లావ్యాప్తంగా పదిమంది యుటిఎఫ్ నేతలను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున గృహనిర్బంధం చేశారు. సుమారు 100 మంది ఉపాధ్యాయ నేతలు, ఉపాధ్యాయులకు ధర్నాకు వెళ్లొద్దంటూ ముందస్తు నోటీసులు జారీ చేశారు. అయితే ప్రభుత్వం విధించిన పోలీస్ నిర్బంధాన్ని ప్రతిఘటించి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నేతలు జిల్లా నుంచి సుమారు 400 మంది విజయవాడ తరలివెళ్లారు. ధర్నాకు వెళ్లేవారిని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులను రంగంలోకి దింపి నిర్బంధం విధించింది. భీమవరంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజుతోపాటు తణుకు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం వంటి ప్రధాన ప్రాంతాల్లో ఉపాధ్యాయ నేతలను తెల్లవారుజాము నుంచే పోలీసులు గృహనిర్బంధం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు వంద మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నేతలకు పోలీసులు ముందస్తు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల నిర్బంధాన్ని దాటుకుని సుమారు 400 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నేతలు విజయవాడ ధర్నాకు తరలివెళ్లి విజయవంతం చేశారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం
యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు

వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ 36 గంటల ధర్నాకు ఉపాధ్యాయులను వెళ్లకుండా ప్రభుత్వ నిర్బంధం, అక్రమ అరెస్టులను ఖండించి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించమని అడుగుతుంటే తమను నేరస్తులుగా ప్రభుత్వం చిత్రీకరించి గృహనిర్బంధం, అక్రమ అరెస్టులకు పాల్పడటం దుర్మార్గమన్నారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టామని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని రామన్నపాలెంలో మంగళవారం సాయంత్రం రూ.కోటితో చేపట్టిన మంచినీటి పథకం పైప్‌లైన్ పనులకు మంగళవారం సాయంత్రం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.145 కోట్లతో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి పైప్‌లైన్ల ఏర్పాటు, ఓహెచ్‌ఆర్ నిర్మాణం చేశామన్నారు. సచివాలయం-2లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన వైఎస్‌ఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి బందుల ఎలీషా, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు ఐతం ధనలక్ష్మి, నాయకులు కర్రి ఏసుబాబు, కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, తన్నీడి గిరి, రేవు రాంబాబు, అనంత సుబ్రహ్మణ్యం, అయితం బాబులు, కడలి బాబులు, లోకం నాని పాల్గొన్నారు.

అన్ని రూరల్ బ్యాంకుల్లో జనరిక్ మందుల షాపులు

డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహారాజు

ప్రజాశక్తి - ఆకివీడు

త్వరలో జిల్లాలోని అన్ని సహకార బ్యాంకుల్లో జనరిక్ మందుల దుకాణాలను ప్రారంభిస్తామని జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షులు పివిఎల్.నరసింహారాజు చెప్పారు. మంగళవారం స్థానిక ఆకివీడు విశాల సహకార పరపతి సంఘం (రూరల్ బ్యాంక్) ఆధ్వర్యంలో బ్యాంకు ప్రాంగణంలో జనరిక్ మందుల షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ జనరిక్ మందుల షాపుల్లో సాధారణ మందుల ధరలతో పోలిస్తే సగం కన్నా తక్కువ ధరకు మందులు లభిస్తాయన్నారు. లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ ఎంవి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఈ షాపుల్లో ధరల వల్ల మందుల ఖర్చు తగ్గుతుందన్నారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, పతంజలి యోగ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పిబి.ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ జనరిక్ మందుల షాపులకు ఆకివీడు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి వేగేశ్న వెంకటరాజు (యండగండి శీను), నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, రూరల్ బ్యాంక్ ఛైర్మన్ కెసి.రెడ్డి మురళీ తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టం రద్దు చేసే వరకూ ఉద్యమం

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ప్రజల హక్కులకు విఘాతం కల్గించే ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టాన్ని రద్దు చేసే వరకూ ఉద్యమించాలని నరసాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ స్థానికంగా న్యాయవాదులు చేపట్టిన నిరసన మంగళవారం కూడా కొనసాగింది. కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు ఈ చట్టం వల్ల తలెత్తే పరిణామాలను, నష్టాలను వివరిస్తూ పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు చల్లా దానయ్యనాయుడు, అందే మణి, ఆర్‌జి.కుమార్(బాబ్జీ), పోలిశెట్టి శ్రీరఘురామారావు, దేవ రంజిత్‌కుమార్, చేగొండి బాలాజీ, పొన్నమండ రామారావు మాట్లాడుతూ గతంలో ప్రాథమిక హక్కుగా ఉన్న ఆస్తి హక్కును 44వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ హక్కుగా పొందుపర్చారని గుర్తు చేశారు. మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రమని, ప్రజలు తమ జీవనోపాధికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ భూమిపై ఆధారపడ్డారన్నారు. పూర్తి ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నెక్కంటి క్రాంతికుమార్, గన్నాబత్తుల మత్స్య వల్లభరావు, కొప్పినీడి చిట్టి పద్మజ, సోడదాసి శ్రీధర్, ఉల్లంపర్తి సత్యనారాయణ, దొంగ నరసింహరాజు, ఓసూరి జ్యోతి మాంగళ్య, నక్కా ఆనంద్‌బాబు, ఎనుముల స్వామినాయుడు, కొమ్ముల నారాయణమూర్తి, మేడిది శ్రీమంత్, కోపల్లె శిరీష, కురెళ్ల అన్నపూర్ణ, అడబాల సుజాత, రంపా పుల్లాజీ, కురెళ్ల సోమశేఖర్, దొంగ సుభాష్‌బాబు, చేగొండి గణేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ సమీక్షించారు. పట్టణంలోని 39 వార్డుల్లో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, త్వరలో టెండర్ ప్రక్రియ జరగనున్న పనులకు సంబంధించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఇప్పటివరకూ దాదాపు రూ.వంద కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. అమృత పథకంలో నిర్మించిన భారీ మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, టిడ్కో, ఆర్అండ్‌బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - కాళ్ల

మోడీలో ఎస్‌టియు 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర కమిటీ సభ్యులు సాయివర్మ ఆర్థిక సహకారంతో పది మంది మహిళలకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు. మోడీలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా సాయివర్మ పనిచేస్తున్నారు. ఈ మేరకు పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యా వాలంటీర్, అంగన్‌వాడీ సిబ్బందికి కలిపి మొత్తం పది మంది మహిళలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు వేజ్ల జానకి రామారావు, జిల్లా కార్యదర్శి సిహెచ్.మోహన్‌బాబు, ఎస్‌టియు మండల ముఖ్యనాయకులు పెదపూడి ప్రసాద్, వీరమల్లు సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు ఆర్.రవికుమార్ పాల్గొన్నారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, శ్రీనివాసులు

భీమవరం రూరల్: టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా నరసాపురం పార్లమెంటు కార్యవర్గ కమిటీ సభ్యులు మామిడిశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా టిడిపి ఉండి నియోజకవర్గ నాయకుడు జుత్తిగ శ్రీనివాసులును నియమించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

ప్రజాశక్తి - ఆకివీడు

ఈ నెల 19వ తేదీన విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రమంతటా అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి ఆయనకు నివాళులర్పించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్ పర్సన్ హైమావతి, ఎఎంసి ఛైర్మన్ షేక్ హసీనా, నగర పంచాయతీ వైస్ ఛైర్ పర్సన్ పుప్పాల సత్యనారాయణ (పండు) పాల్గొన్నారు.

మొగల్తూరు : ఈ నెల 19వ తేదీన విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి ప్రజలు తరలిరావాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పిలుపునిచ్చారు. వైఎస్ రాజశేఖర రెడ్డి అంబేద్కర్ ఆశయాలను అనుసరించే వారన్నారు. ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ స్ఫూర్తి యువతకు తెలిసే విధంగా విజయవాడ నడిబొడ్డున 19 ఎకరాల విస్తీర్ణంలో రూ.600 కోట్లతో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ నెల 19న విగ్రహాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున విజయవాడకు తరలిరావాలని కోరారు. అనంతరం సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు తిరుమాని బాపూజీ, బి.రాధాకృష్ణ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, ఎంపిటిసి ధనలక్ష్మి ఉన్నారు.

కేన్సర్ విద్యార్థినికి సాయం

ప్రజాశక్తి - ఆచంట

పెనుమంచిలి పంచాయతీ పరిధి నెహ్రూనగర్‌కు చెందిన శీలం దివ్య (4వ తరగతి విద్యార్థి) లివర్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఆమె తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం దివ్య హైదరాబాదులోని బసవ తారకం కేన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆపరేషన్‌కు రూ.6 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో విషయం తెలుసుకున్న కొడమంచిలి హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకారంతో దివ్య కుటుంబసభ్యులకు లక్షా నూట పదహారు రూపాయల చెక్కు అందించినట్లు సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ తెలిపారు. ఆర్థిక సాయం అందించిన హోలీ ఏంజెల్స్ స్కూల్ కరస్పాండెంట్ కె.రవికుమార్‌ను, ప్రిన్సిపల్ జి.కష్ణవేణిని అభినందించారు. కార్యక్రమంలో కృష్ణసాయి సేవా సంఘం సభ్యులు బి.రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి - ఉండి

ఆరోగ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అన్నారు. మంగళవారం అర్తమూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్న శ్రీహరి నారాయణరాజు మాట్లాడారు. పల్లెల్లో మెరుగైన వైద్య సదుపాయాలందిస్తూ ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంరక్షిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గోనబోయిన వీర్రాజు, నాయకులు రణస్థల మహంకాళి, జొన్నల వజ్రం పాల్గొన్నారు.

కారుమూరిది ప్రజావంచెన యాత్ర : ఆరిమిల్లి

ప్రజాశక్తి - తణుకు

మంత్రి కారుమూరి చేస్తున్నది ప్రజా దీవెన యాత్ర కాదని, ప్రజావంచన యాత్ర అని తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో నియోజవర్గాన్ని గాలికొదిలేసిన ఇప్పుడు ప్రజాదీవెన యాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే విధంగా ఉందన్నారు. చంద్రబాబును విమర్శించే స్థాయి కారుమూరికి లేదన్నారు. కారుమూరిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కలగర వెంకటకృష్ణ, గుబ్బల శ్రీనివాస్, గోపిశెట్టి రామకృష్ణ, తాతపూడి మారుతీరావు, షేక్ సురా సాహెబ్ పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తాం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమని, చంద్రబాబు అధికారంలోకి రాగానే పేదల ఆకలి తీరుస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి తెలిపారు. మంగళవారం స్థానిక తాలూకాఫీస్ సెంటర్లోని అన్నా క్యాంటీన్ వద్ద 74వ వారం అన్నదానం చేశారు. వైసిపి ప్రభుత్వానికి పగ సాధించడమే తప్ప ప్రజాభిమానం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, ఎస్.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ప్రభుత్వం దిగొచ్చే వరకూ సమ్మె

29వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - కాళ్ల

రాష్ట్ర సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో ముఖ్యమంత్రి జగన్ గంగిరెద్దులా మారారని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు దావులూరి మార్తమ్మ విమర్శించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్మా జిఒ 2ను రద్దు చేయాలని కోరుతూ గంగిరెద్దుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేరీమాత, లక్ష్మి, కాసీరత్నం, వెంకటలక్ష్మి, రమాదేవి, పద్మ రాజకుమారి పాల్గొన్నారు.

పెంటపాడు : అంగన్వాడీల సమ్మె 29వ రోజుకు చేరింది. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కోరుతూ అంగన్వాడీలు తల్లులు పిల్లలతో వచ్చి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, అంగన్‌వాడీ నాయకులు జై.శ్యామలాకుమారి, వి.కనకమహాలక్ష్మి, జె.జయలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్.అనురాధ, జి.జయలక్ష్మి, సిహెచ్.శ్రీదేవి, హైమ, వెంకటలక్ష్మి, నాగమణి, శిరీష, మంగతాయారు పాల్గొన్నారు.

పోడూరు : పట్టు పట్టక్కా జెండా.. పట్టక్కా సిఐటియు నీకు నాకు అండా దండ అక్కా.. అంగన్వాడీ హక్కులు సాధిస్తాం అక్కా కల్లల్లోన వెలుగులు నింపే ధ్యేయం మనదక్కా అంటూ 29వ రోజు మంగళవారం అంగన్వాడీలు ఎస్మా చట్టాన్ని లెక్కజేయకుండా ఆట పాటలతో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, జె.ఉమాదేవి, రాయుడు కుమారి, సిఐటియు నాయకులు పిల్లి.ప్రసాద్, బురాబత్తుల వెంకటరావు పాల్గొన్నారు.

వీరవాసరం : అంగన్‌వాడీల సమ్మె 29వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలు సమ్మె శిబిరం వద్ద 29 సంఖ్యగా ఏర్పడి నిరసన తెలిపారు. ఎస్మాకు భయపడేది లేదని యూనియన్ నాయకురాలు నాగరత్నం తెలిపారు.

ఆచంట (పెనుమంట్ర) : అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మెడకు ఉరితాళ్లు వేసుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస్‌ప్రసాద్, అంగన్వాడీ సెక్టార్ నాయకులు సరస్వతి, సాయి మహాలక్ష్మి, మౌనిక పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్యుడు వెంకటేశ్వరరావు, కౌలు రైతు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు సంఘీభావం తెలిపారు.


కాళ్లలో గంగిరెద్దుకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఆచంట : అంగన్‌వాలను భీమవరంలో అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు అన్నారు. ఆచంట కచేరీ సెంటర్లో సమ్మె కొనసాగింది. కార్యక్రమంలో మైలే విజయలక్ష్మి, జి.కమల, వెంకటలక్ష్మి, సత్యవతి, మల్లేశ్వరి, పద్మ, సుజాత, ఝాన్సీ పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులో అంగన్వాడీలు 29వ రోజు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో పెద్దింట్లు, సారమ్మ, సీత, నాగలక్ష్మి, రేఖ, సాంభవి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు స్వరూపారాణి, సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో భాగంగా చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యడవల్లి వెంకట దుర్గారావు పాల్గొన్నారు.

యలమంచిలి : అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఖాళీ కంచాలు మోగించి నిరసన తెలిపారు. సమ్మెకు సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్, అంగన్వాడీ నేతలు బి.రజనీదేవి పాల్గొన్నారు.

ఆకివీడు : 29 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అంగన్వాడీల యూనియన్ నాయకురాలు కృష్ణవేణి అన్నారు. ఈ మేరకు అంగన్‌వాడీలు కుర్చీలు తలకిందులుగా చేసి చూపిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీలు నోము, భాను, దుర్గ, కుమారి, కృష్ణవేణి, భవాని, అమ్మాజీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఉండి : రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు అదరం, బెదరం అని అంగన్వాడీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.చైతన్య, డి.సత్యవేణి అన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె 29వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఝాన్సీ, గడి కుసుమ, శ్యామల, లలిత, శ్రీదేవి, ప్రేమలత, విజయకుమారి పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : అంగన్‌వాడీల సమ్మె 29వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. అంగన్‌వాడీ నాయకురాలు ఆకుల నీలిమ మాట్లాడారు. అనంతరం గంగిరెద్దుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి, రాజేశ్వరి, రత్నకుమారి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలో అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకురాలు తులసి అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

సూర్యనారాయణరాజుకు ఘన నివాళి

ప్రజాశక్తి - యలమంచిలి

సిపిఎం సీనియర్ నాయకులు, చించినాడ గ్రామ మాజీ సర్పంచి రుద్రరాజు సూర్యనారాయణరాజు 18వ వర్ధంతి సభ మంగళవారం చించినాడలో నిర్వహించారు. ముందుగా సూర్యనారాయణ రాజు విగ్రహం వద్ద ఉన్న పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు ఆవిష్కరించారు. అనంతరం సూర్యనారాయణ రాజు విగ్రహానికి మాజీ ఉప సర్పంచులు రుద్రరాజు సత్యనారాయణ రాజు (వైజాగ్ రాజు) రుద్రరాజు పెదబాబు, రైతు నాయకులు రుద్రరాజు చిన్న వర్మ, సూర్యనారాయణ రాజు మూడో అల్లుడు కాశీ విశ్వనాథరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు కేతా సూర్యారావు మాట్లాడారు. చించినాడ పంచాయతీలో సిపిఎం సుమారు 65 సంవత్సరాలు పాటు అధికారంలో కొనసాగిందని, దీనిలో సుమారు 30 సంవత్సరాల పాటు సూర్యనారాయణ రాజు సర్పంచిగా, సుమారు 15 సంవత్సరాల పాటు సొసైటీ అధ్యక్షునిగా ప్రజలకు ఎనలేని సేవలందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. అటువంటి నాయకుని అడుగుజాడల్లో ప్రతి కార్యకర్తా నడుచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేవ సుధాకర్, సరిపల్లి జయప్రభ, తెన్నేటి సంపతరావు, ఎం.ఆంజనేయులు, సిహెచ్ వడ్డీ కాసులు, గుబ్బల సత్యనారాయణ, గూడూరి ఆంజనేయులు, డివైఎఫ్ఐ నాయకులు టి.స్టాలిన్, విప్పర్తి నన్ని, తాడి ఉదయ్, విప్పర్తి నాని, విప్పర్తి యెహోషువ, పల్లేరు అనిల్, భారతుల రాజేష్ పాల్గొన్నారు.


సూర్యనారాయణ రాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ల్యాండ్ టైటిల్ యాక్ట్ నష్టదాయకం

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రజలకు నష్టదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భూ హక్కు చట్టాన్ని ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తెచ్చిందని తెలిపారు. ఈ చట్ట ప్రకారం భూ సమస్యలు ఏర్పడితే కోర్టులకు, కింది స్థాయి కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ శాఖతో అప్పిలేట్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. సహజంగానే భూ సమస్యలన్నీ రెవెన్యూ పరిధిలోనే ఏర్పడతాయని, మళ్లీ వారే సమస్యలను పరిష్కరించాలంటే దొంగచేతికి తాళాలు ఇవ్వడమేనని తెలిపారు. భూమి కలిగిన రైతులకు, ప్రజానీకానికి తలెత్తే భూ సమస్యలు ఈ ట్రిబ్యునల్ ద్వారానే తేల్చుకోవాలని పేర్కొన్నారు. మండల స్థాయి ట్రిబ్యునల్‌లో తేలకపోతే జిల్లాస్థాయి ట్రిబ్యునల్‌కు వెళ్లాలని, జిల్లా స్థాయిలో తగాదాలు తేలకపోతే హైకోర్టుకు వెళ్లాలని ఈ చట్టం చెబుతోందని తెలిపారు. రైతాంగానికి, భూ యజమానులకు ఇది ఒక నల్లచట్టం అని తెలిపారు. తక్షణం ప్రభుత్వం ఈ చట్టాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పులకు, సర్వోన్నత న్యాయస్థానాల నిబంధనలకు ఈ చట్టం పూర్తి విరుద్ధమని తెలిపారు. రాష్ట్రంలోని 550 కోర్టులు పరిష్కారం చేయలేని సమస్యలను ట్రిబ్యునల్ ద్వారా పరిష్కారం చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం టైటిల్ యాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉదయమే కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు భోగిమంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలు, గంగిరెద్దుల విన్యాసాలు, కోలాటం, రంగవల్లులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులు వేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ జగపతిరాజు, ఉపాధ్యక్షులు ఎస్‌వి. రంగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: ఆదిత్య స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేసే విధంగా భోగి మంటలు వేసి గ్రామీణ శోభ సంతరించేలా బొమ్మల కొలువు, పిండి వంటలు, ఎడ్లబండి, చిన్నారులతో వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డైరెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ వాసుదేవ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగిమంటలు వేశారు. విద్యార్థులు గంగిరెద్దులు ఆడించారు. హరిదాసు తదితర వేషధారణలు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాలే సుష్మ, సిబ్బంది ఎ.అనంతలక్ష్మి, కొత్తపల్లి ప్రసాద్, కె.ఆంజనేయులు, బెల్లంకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.


మొగల్తూరు : హరిదాసు వేషధారణలో విద్యార్థి

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

ఉండి: టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉండి మండలానికి చెందిన సీనియర్ నాయకులు జుత్తిగ శ్రీనివాస్ నియమితులయ్యారు. మండలానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం జుత్తిగ శ్రీనివాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. 14 ఏళ్లపాటు మండల అధ్యక్షునిగా పనిచేయడమే కాకుండా 2009 నుంచి మూడు సార్లు నియోజకవర్గంలో టిడిపి ఎంఎల్ఎలు విజయం సాధించడంలో శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం జుత్తిగ శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి రావడానికి కృషి చేసిన ఎంఎల్ఎ మంతెన రామరాజుకు, పార్టీలోని సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జెసిని కలిసిన ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి

భీమవరం: రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండెల లక్ష్మీరెడ్డి జిల్లా కలెక్టరేట్లో మంగళవారం జెసి రామ్ సుందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ సోమవారం జిల్లా పర్యటనకు వచ్చానని, పాలకొల్లు మండలం లంకలకోడేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను, నరసాపురం మండలం రుస్తుంబాద మున్సిపల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, ఎల్‌బి చర్లలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసినట్లు తెలిపారు. భోజనవసతి, శానిటేషన్ గురించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించామని, సివిల్ సప్లయిస్ గోడౌన్ స్టాకు, రిజిస్టర్లు పరిశీలించానని తెలిపారు. సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామప్రసాద్, డిఎస్‌ఒ ఎన్.సరోజ, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట : ఎంపిపి

పాలకోడేరు : ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పేట వేస్తోందని పాలకోడేరు ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) అన్నారు. పెన్నాడ అగ్రహారంలో సర్పంచి చిల్లా అనూష సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపిపి ప్రారంభించి మాట్లాడారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఛాంబర్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లా శ్రీనివాస్, ఉప ఎంపిపి ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపిటిసి గాంధీ, తహశీల్దార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి చంటిరాజు

వైఎస్ఆర్ బీమా చెక్కులు అందజేత

ఉండి: ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చేందుకే జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ బీమా రూపొందించారని డిసిసిబి ఛైర్మన్ నరసింహరాజు అన్నారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో చెరుకువాడకు చెందిన సైదు ఏసు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతని కుటుంబానికి రూ.5 లక్షలు, చూడూరి వెంకటేశ్వరరావుకు రూ.లక్ష, మరో ముగ్గురికి రూ.లక్ష చొప్పున చెక్కులను పివిఎల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో వైసిపిని గెలిపించి రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ సర్పంచి కొండవీటి సాంబశివరావు, ఎఎంసి డైరెక్టర్ నాగన్న పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఉండి: రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. మంగళవారం చిలుకూరులోని సాయిబాబా ఆలయం నుంచి మహదేవపట్నం సత్రం వరకూ రోడ్డు పునర్ని ర్మాణానికి ముఖ్యమంత్రి కోటి 40 లక్షల రూపాయల నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. తొందరలోనే రాష్ట్రంలోని అన్ని రహదారులూ అవసరమైన చోట పునర్నిర్మాణం, మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముదునూరి వెంకట సోమరాజు, ఎంపిటిసి కరణం త్రిమూర్తులు, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఎఎంసి ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ట్యాంకు అందజేత

పాలకొల్లు: పాలకొల్లు పరిధిలోని చోడేపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 9 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కారణంగా నాడు నేడు కింద పాఠశాల ఎంపిక కాలేదు. దీంతో నిధులు రాలేదు. పాఠశాలలో వాటర్ ట్యాంకు పూర్తిగా పాడైపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థులు టాయిలెట్లకు బకెట్లతో నీరు తీసుకెళ్తున్నారు. పాఠశాల హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ సమస్యను చెప్పగా దాత గంటా వెంకన్న స్పందించి వాటర్ ట్యాంక్‌ను పాఠశాలకు బహూకరించారు. చోడేపాడు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

'పేదలకు కార్పొరేట్ వైద్యమే జగన్ లక్ష్యం'

ప్రజాశక్తి - ఆచంట

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ తెలిపారు. మంగళవారం కొడమంచిలి రైతు కమ్యూనిటీ హాల్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా అనేక దీర్ఘకాల వ్యాధులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ వాలంటీర్, ఆశా కార్యకర్త, ఎఎన్ఎం, ఆరోగ్య సిబ్బంది పర్యటించి కుటుంబాల్లో వారి ఆరోగ్య పరిస్థితులు నమోదు చేసుకుని వారికి అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సత్యవతి, డి.జితేంద్ర, రామాంజనేయులు, ఉపసర్పంచి ములగాల వరప్రసాద్ పాల్గొన్నారు.

ఐక్యతకు క్రీడలు దోహదం

ఆచంట (పెనుమంట్ర): గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఐక్యతను చాటుతాయని ఎంపిడిఒ పి.పద్మజ అన్నారు. మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ షెడ్యూల్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జుత్తిగ, మల్లిపూడి, మామునూరు, నత్తా రామేశ్వరం, పెనుమంట్ర 1, 2, పొలమూరు 1, 2, సోమరాజు ఇల్లింద్రపర్రు, వెలగలవారిపాలెం చెందిన క్రీడాకారులకు 10వ తేదీన పెనుమంట్ర హైస్కూల్లో వాలీబాల్, 11న పొలమూరులో కబడ్డీ పోటీలు, 12న పొలమూరులో కోకో, 16న పెనుమంట్రలో షెటిల్, 17న క్రికెట్ పోటీలు ఆయా హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టిడిపి, జనసేన కూటమితోనే దళితుల సంక్షేమం

పోడూరు: టిడిపి, జనసేన కూటమితోనే దళితుల సంక్షేమం, అభివృద్ధి అని ఇరు పార్టీల ఎస్‌సి నాయకులు అన్నారు. పెనుమదంలో జగన్ ప్రభుత్వంలో రద్దయిన 27 సంక్షేమ పథకాలను అమలు చేయాలని మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల పాలనలో అడుగడుగునా దళితులను దగా చేసిందన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచి తానేటి బాబూరావు, దాసరి రత్నరాజు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : కాపవరం గ్రామంలో గొల్లవానిచెరువు, రాళ్లచెరువులో మంగళవారం జగన్ ప్రభుత్వంలో రద్దయిన 27 సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ముప్పిరి సత్యనారాయణ, కొండేటి జీవరత్నం, బత్తుల రాజు, బుగ్గే ఆనంద్, బుగ్గే బాబూరావు, శ్రీనివాసు, డానియేలు పాల్గొన్నారు.

పేరు మార్పు

పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, విస్సాకోడేరు గ్రామం డోర్ నెం. 5-66 కి చెందిన **పేపకాయల నాగ శ్రీనివాసు** అను నేను నా భార్య పేపకాయల రామలక్ష్మి పాస్‌పోర్టులో నా పేరు **పేపకాయల శ్రీనివాస్** అని తప్పుగా పేరు ఉండటం వల్ల నేను నా భార్య పాస్‌పోర్టులో **పేపకాయల నాగ శ్రీనివాసు** గా పేరు మార్చుకుంటున్నాను. కావున నా భార్య పాస్‌పోర్టు నెం. **L1630674** పాస్‌పోర్టులో పేపకాయల శ్రీనివాసు గా పేరు మార్చుకుంటున్నాను.

పేపకాయల నాగ శ్రీనివాసు
W/o. పేపకాయల రామలక్ష్మి
విస్సాకోడేరు, పాలకోడేరు మండలం
ప॥గో॥జిల్లా, సెల్: 9502743544

పేపరు ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు సిటీ తంగెళ్లమూడి కాపురస్తులు **ఇషాక్ షరీఫ్ మొహ్మద్** అనే నేను ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది.

నాకు పాస్‌పోర్టు నెం. **H.6430781** అనే పాస్‌పోర్టు సిరాజ్ మొహ్మద్ వేరు పేరు మీద కలిగియున్నది. సదరు పాస్‌పోర్టు 3-8-2019న వ్యాలిడిటీ అయిపోయినది. నేను కొత్తగా ఇషాక్ షరీఫ్ మొహ్మద్ అనే పేరున మరల పాస్‌పోర్టు అప్లయి చేసియున్నాను. సదరు కొత్తగా అప్లయి చేసిన పాస్‌పోర్టు నెం. **VSPA00835895** యిచ్చిన ఇన్ఫర్మేష్ కొంత దాచిపెట్టినారనే నెపంతో సదరు పాస్‌పోర్టు క్లోజ్ అయినది. నా పేరు సిరాజ్ మొహ్మద్ కి బదులు నా పేరు ఇషాక్ షరీఫ్ మొహ్మద్ గా మార్చి నా పాత పాస్‌పోర్టును తిరిగి రెన్యూవల్ చేసి యివ్వమని కోరుచూ అర్జీ పాస్‌పోర్టు ఆఫీసు వారికి అప్లై చేసియున్నాను. సదరు పై విషయములు పై పేపరు ప్రకటన ద్వారా తెలియపరచుచున్నాను.

ఏలూరు, *ది. 9-1-2024*

ఇట్లు: **ఇషాక్ షరీఫ్ మొహ్మద్**
ఏలూరు, ఏలూరు జిల్లా
సెల్: 9030881207

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 287-289/General/2023-24, Dated. 09-01-2024

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Construction of CC Road & CC Drain, Construction of Balance bit of Outfall main Drain and Construction of Brick Work at Community Hall at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **3** with an amount of Rs. **16.23** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 12-01-2024. Last date of receipt of tenders is 18-01-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

TADEPALLIGUDEM MUNICIPALITY

E-PROCUREMENT TENDER NOTICE

Roc. No. 2422/E1/2023-24 **Dated: 10-01-2024**

Sl. No.	Name of Work	Name of the Grant	Estimate Value (Rs. in Lakhs)	Bid Downloading start Date	Last Date for Receipt of Bids
1	Civil, Water Supply & Electrical works-02 Nos	General Funds	18.00	10-01-2024	17-01-2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site https://tender.apeprocurement.gov.in

Sd/- **COMMISSIONER**
TADEPALLIGUDEM MUNICIPALITY